

**ఎల్వోసీ పత్రం అందజేత**

సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్షా 20 వేల ఎల్‌ఓసీ పత్రాన్ని మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. మోండా డివిజన్ మారుతి వీధి ప్రాంతానికి చెందిన శారద అనే మహిళ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ నిమిత్తం ఎల్‌ఓసీ పత్రాన్ని మాజీ కార్పొరేటర్ ఆకుల రూప బాధిత కుటుంబ సభ్యుల ఇంటికెళ్లి చెక్కును అందజేశారు.- మారేడ్‌పల్లి

**పీజీ డిప్లొమా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు**


ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 15: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లొమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 19లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**ఎంసీఏ పరీక్షా తేదీలు ఖరారు**

ఓయూ పరిధిలోని ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ప్రొ. రాములు తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 19 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

# నిత్యం వ్యాయామం చేయాలి

మారేడ్‌పల్లి/అడ్డగుట్ట, మార్చి 15 : మోండా డివిజన్ ఆదయ్యనగర్‌లోని గ్యాస్ మండి ప్లే గ్రౌండ్‌లో ఓపెన్ ఎయిర్ జిమ్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలమన్నారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆరోగ్యం కోసం నిత్యం వ్యాయామం చేయాలన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా తాను బరిలో ఉన్నానని ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాం సుందర్‌గౌడ్, బీజేపీ నాయకులు దయరాం, నర్సింగ్‌రావు, సందీప్, అశోక్, సర్వేశ్, సత్యనారాయణ, విశాల్, సత్యం, జి. రాజు, రాజేష్, అనిల్, భూలక్ష్మి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



మోండా డివిజన్ ఆదయ్యనగర్‌లోని గ్యాస్‌మండి ప్లే గ్రౌండ్‌లో ఓపెన్ ఎయిర్ జిమ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపిక, తదితరులు


**సింటెక్స్ ట్యాంక్ ప్రారంభం**

ఎండాకాలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అధికారులకు సూచించారు. అనంతరం సాయినగర్‌లో ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంక్‌ను,తుకారాంగేట్‌లోని కొండారెడ్డి పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన జీవితానికి నిత్యం వ్యాయామం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎమ్‌సీ డీసీ సుభాష్‌రావు, జలమండలి డీజీఎం కృష్ణ, సెక్షన్ మేనేజర్లు నిఖితారెడ్డి, స్రవంతి, జీహెచ్‌ఎమ్‌సీ ఏఈ వేణు, బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్‌సుందర్, బండా కార్తీకారెడ్డి, సారంగపాణి, సీహెచ్ కన్నాభిరాం, శారదా మల్లేష్, నరేందర్, మహేష్, ఉదయ్, సాయి, శివాజీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల నిర్మాణానికి

# అదనపు నిధులు మంజూరు

**ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు తెలిపిన సాధన కమిటీ సభ్యులు**



ఎమ్మెల్యే తలసానిని కలిసి సత్కరిస్తున్న ఉన్నత పాఠశాల సాధన కమిటీ సభ్యులు

బన్సీలాల్‌పేట్ : భోలక్‌పూర్‌లోని మేకల మండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న నూతన భవనానికి అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.65 లక్షల నిధులు మంజూరు చేసినందుకు, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నందుకు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఉన్నత పాఠశాల సాధన కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కమిటీ కన్వీనర్ ఈ.చంద్రశేఖర్, కో-కన్వీనర్లు వీజే.శేషగిరిరావు, బి.నర్సింగ్‌రావు, ఆర్.రాజు పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున్‌రెడ్డిలు, తల్లిదండ్రులు భాస్కర్, రవి, శ్రీలత, వరలక్ష్మి తదితరులు తలసానిని కలిసి సన్మానించారు.



నారాయణ జోపూడి సంఘం బస్తీ డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

# పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే తలసాని**

కంటోన్మెంట్, మార్చి 15: కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం కంటోన్మెంట్ రసూల్‌పురాలోని నారాయణ జోపూడి సంఘం బస్తీలో గత సర్కారు చేపట్టిన డబుల్ ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంతో లబ్ధిదారులతో కలిసి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిశారు. ఈ క్రమంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిస్థితిని తలసానికి వివరించారు. దీంతో వెంటనే జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో పాటు హౌసింగ్ ఈఈ వెంకట్‌దాస్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన తలసాని డబుల్ ఇండ్ల పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. కాంట్రాక్టర్‌కు రావాల్సిన పెండింగ్ నిధులను విడుదల చేయడంతో పాటు లబ్ధిదారులకు త్వరితగతిన ఇండ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
కార్యక్రమంలో నజీర్, గౌస్, రహీమ్, జరీనా, షకీరా, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

కంటోన్మెంట్, మార్చి 15: అభాగ్యులు, ఆపదలో ఉన్న నిరుపేదలకు వరంలా సీఎంఆర్‌ఎఫ్ నిలుస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఐదో వార్డు మహాత్మాగాంధీ నగర్‌కు చెందిన బాలరాజ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో కొంత కాలంగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక నాయకుడు పెద్దాల నర్సింహను సంప్రదించగా విషయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.1.10లక్షల విలువైన ఎల్వోసీ మంజూరైంది. ఈ నేపథ్యంలో బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బాలరాజ్ సతీమణి మమతకు ఎల్వోసీని మర్రి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు.



ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యురాలికి అందజేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

### విద్యార్థులు ఉన్నత

## విద్యను అభ్యసించాలి

బొల్లారం,మార్చి 15:ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేసున్నదని టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ నరసింహన్ కన్నన్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుప్రజ,పద్మావతి దేవేందర్ రెడ్డి, రమేష్, పద్మజ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం

**మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత**



తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న రాసూరి సునీత

అడ్డగుట్ట, మార్చి 15 : సుప్రీంకోర్టులో కేసు ఉండగా ఎమ్మెల్సీ కవితను ఎలా అరెస్టు చేస్తారని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లతో కలిసి రాసూరి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాసూరి సునీత మాట్లాడుతూ... ఒక మహిళ అని చూడకుండా మహిళల హక్కులను కాలరాసేలా రాత్రి సమయంలో అరెస్టు చేయడం దారుణమని ఆమె ప్రశ్నించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇంటిలో సోదాలను నిర్వహించడమే కాకుండా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆమె పేర్కొన్నారు. అది కూడా సుప్రీం కోర్టులో కేసు నడుస్తుండగా అరెస్ట్ చేయడం కుట్రపూరిత ధోరణికి అద్దం పడుతుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్‌సీసీ విద్యార్థికి ఎమ్మెల్యే తలసాని అభినందనలు



ఎన్‌సీసీ విద్యార్థి పీయూష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యదవ్

బన్సీలాల్‌పేట్, మార్చి 15 : ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ విద్యార్థి పీయూశ్ పవార్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. న్యూబోయిగూడకు చెందిన యోగేశ్, మమతా పవార్‌ల కుమారుడైన పీయూశ్, ప్రస్తుతం పద్మారావునగర్‌లోని ఎస్వీ కళాశాలలో బీబీఏ, డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో తలసానిని కలిసిన పీయూశ్ కుటుంబ సభ్యులు, ఢిల్లీలో అతడు పరేడ్ తరువాత అందుకున్న ప్రశంసాపత్రాలను, ఫొటోలను ఆయనకు చూపించారు.
బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు లంక రాజు, వెంకట్, గజ్జెల శ్రీను, శివ, మల్లేశ్, సురేశ్‌లు పాల్గొన్నారు.



బోర్డు సీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న సామాజిక కార్యకర్తలు

# బాధితులకు న్యాయం చేయండి

కంటోన్మెంట్, మార్చి 15: రాజీవ్ రహదారి రోడ్డు విస్తరణలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు ప్రముఖ సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్తా రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారితో కలిసి బాధితులకు నష్టపరిహారం, విధి విధానాల గురించి తెలియజేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఈఓ స్పందిస్తూ రోడ్డు విస్తరణ పనులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం, హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, నష్టం పరిహారం విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో గౌరీ శంకర్, రాము, కృష్ణ, సాయిలేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

అంబర్‌పేట,మార్చి 15: కాలనీల్లో, బస్తీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ భాగ్యనగర్‌లో రూ.10 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని ఇందిరానగర్‌లో పర్యటించి అక్కడి బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు తమ బస్తీలో కొత్త డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కొత్త పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, వాటర్‌వర్క్స్ మేనేజర్ రోహిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లతో పాటు బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ దంపతులు

### నగర అభివృద్ధికి

## ఎక్కువ నిధులు ఇవ్వండి

**డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత**

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 15: తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసిన డిప్యూటీ మేయర్ హైదరాబాద్ నగర అభివృద్ధిపై చర్చించారు. నగర అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

### 25వేల టీచర్

## పోస్టులను భర్తీ చేయాలి

కాచిగూడ, మార్చి 15: పీఆర్సీ రిపోర్టులో తెలిపిన విధంగా ప్రభుత్వ పాఠశాలలో రిటైర్మెంట్ వల్ల ఏర్పాడ్డ 25వేల టీచర్ పోస్టులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలోని ఓ హోటల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన టెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తాననడం సరికాదని, టీచర్ పోస్టుల సంఖ్యను పెంచితే బీఈడీ, డీఈడీ చేసిన లక్షలాది మందికి అర్హత లభిస్తుందన్నారు. గత 25 ఏండ్లుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 90 శాతం ఖాళీగా ఉన్న టీచర్, పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేశ్, నందగోపాల్, అనంతయ్య, రామకృష్ణ, రాజ్‌కుమార్, సుధాకర్, కృష్ణయాదవ్, రమేశ్‌యాదవ్, ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం చూపే దిశగా పరిశోధనలు సాగాలి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 15: సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతూ ఆయా రంగాల్లో దిశానిర్దేశం చూపే ఆవిష్కరణ దిశగా పరిశోధకులు దృష్టి సారించాలని ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ చెన్నప్ప పిలుపునిచ్చారు. దీనికోసం మల్టీ డిసిప్లినరీ అభ్యసనతో పాటు నాణ్యమైన పరిశోధనల దిశగా విద్యార్థులను అధ్యాపకులు ప్రోత్సహించాలని సూచించారు. పరిశోధనల్లో కొత్త సరిహద్దులను అన్వేషించే లక్ష్యంతో ఓయూ కామర్స్ విభాగంలో రెండో జాతీయ డాక్టోరల్ కాంక్లేవ్ - 2024ను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. కామర్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ చెన్నప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రవేశాల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిర్దేశిత సమయంలోగా పరిశోధనలు పూర్తి చేయాలని చెప్పారు. పరిశోధనల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పరిశోధనల్లో నాణ్యత పెంచేందుకు కృషి చేస్తున్న కాంక్లేవ్ నిర్వాహకులను అభినందించారు.



డాక్టోరల్ కాంక్లేవ్‌కు హాజరైన ప్రొఫెసర్లు

కాంక్లేవ్ కన్వీనర్ ప్రొఫెసర్ జి. నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పరిశోధనలు చేసే దిశగా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ అప్పారావు, కామర్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణచైతన్య, ప్రొఫెసర్ ప్యాట్రిక్, ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, ప్రొఫెసర్ సంధ్యారాణి, ప్రొఫెసర్ కవితాదేవి, ప్రొఫెసర్ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుపై సీఎంకు లేఖ రాస్తా

**జిల్లా సాధన సమితికి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హామీ**

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన ఉద్యమానికి మద్దతు కోరుతూ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సమితి సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు అయితే ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యే అవకాశం ఉంటుందని, మరింత అభివృద్ధి జరిగి ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్‌యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, కృష్ణముదిరాజ్, రవీందర్‌సాగర్, జగదీశ్, అశోక్ తదితరులు ఉన్నారు.

### 22న ఎన్‌హెచ్‌ఎం

## ఉద్యోగుల సమ్మెబాట

సుల్తాన్‌బజార్, మార్చి 15: ఈ నెల 22న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు సమ్మె బాట పడుతున్నట్లు ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ అన్నారు. ఈ మేరకు నేషనల్ హెల్త్ మిషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి శుక్రవారం కోఠిలోని ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కార్యాలయం ముం దు నిరసన తెలిపిన అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేశ్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం కాన్షీరాం నిరంతరం కృషి






కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు, బీఎస్‌ఎఫ్ నేతలు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 15: బహుజన సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకులు, బహుజన రాజ్యాధికారం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మాన్యశ్రీ కాన్షీరాం 90వ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుద్యోగులు, విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫ్రంట్ విద్యార్థి విభాగం కన్వీనర్ డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ మాట్లాడుతూ బహుజన హక్కుల సాధన కోసం తాము నిరంతరం పోరాడుతామన్నారు. పూలే, అంబేద్కర్, కాన్షీరాం ఆలోచనా విధానాలతో పూలే చిత్రపటాన్ని అసెంబ్లీలో పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేస్తుంటే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముఖం చాటేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూపీఎఫ్ నాయకులు బీసీ నరసన్న, అశోక్‌యాదవ్, దండెం ఆనంద్, గోపి, కొప్పుల అర్జున్, వంశీకృష్ణ, అశోక్, అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు తదితరులు పాల్గొన్నారు.
బీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేశ్ మాట్లాడుతూ కాన్షీరాం విగ్రహాన్ని తక్షణమే ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం సాధించిపెట్టిన మహనీయుడు కాన్షీరాం అని కొనియాడారు. కాన్షీరాంకు తక్షణమే భారత రత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రమళ్ల మొగులయ్య, బీఎస్‌ఎఫ్ నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, పానుగంటి కర్ణాకర్, రేవంత్, సతీశ్, అనంతయ్య, విజయ్, పురుషోత్తం, చింతయ్య, వంశీ పాల్గొన్నారు.

**హుండీ ఆదాయం లెక్కింపు**

మారేడ్‌పల్లి, మార్చి 15: వెస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది. ఆలయ ఈఓ అరుణ కుమారి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అండాలు, ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్ పర్యవేక్షణలో 6 నెలల హుండీ ఆదాయాన్ని భక్తులు, ఆలయ సిబ్బంది లెక్కించారు. హుండీ ద్వారా మొత్తం ఆదాయం రూ. 2,23,197 వచ్చినట్లు ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్, ఈఓ అరుణ కుమారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు వేణుచారి, నర్సింగ్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు టి. రాజేశ్వర శర్మ, తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 434 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**J.Ramulu & Others** ...Opponents

**NOTICE**

To
**O-5 MUKYARA NARENDER, S/o. NARSING RAO, Flat No.304, 4th Floor, Sri Veerabadra Residency, Old Bowenpally Secunderabad.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**IN THE COURT OF THE HON'BLE 11th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD.**
**O.S. NO. 176 OF 2024**
**BETWEEN:**
**1. SMT ZOHRA MUSTAFA JOHER ... PLAINTIFF NO.1**
**2.HUSSAIN MUSTAFA JOHER, ... PLAINTIFF NO.2**
**3. SMT ALAFIYA HUZEFA BHIWANDIWALA, ... PLAINTIFF NO.3**
**4. SMTRUKAIYA ALIASGAR GHADIYALI @ RUKAIYA MUSTAFA JOHER, ... PLAINTIFF NO.4**
And
**1. THE TAHSILDAR, ... DEFENDANT NO.1**
Tirumalagiri Mandal, Hyderabad District, Secunderabad.
**2.ALL CONCERNED ... DEFENDANT NO.2**
To,
**ALL CONCERNED** ... Defendant No.2
Please take notice that the Plaintiffs herein has filed the above suit to declare them(Plaintiffs) as the legal heirs of Late- **MUSTAFA MULLA HUSSAIAN BHAI JOHER,** who died intestate on 15-08-2020. The above said suit is posted to15-04-2024at 10:30 A.M, for your (Defendant No.2) appearance,either in person or through, your learned counsel, failing which the above matter will be decided in your absence as per law.
(BY ORDER OF THE COURT)
**M. PURUSHOTHAM**
**M. ANGAD, P. ROHIT,** Advocates
**# FLAT NO.G-2, in GROUNDFLOOR,**
GHMC Door No.1-1-563/A/G-II,
**"SURABHI APARTMENTS (A-BLOCK)",**
New Bakaram, Golkonda Cross Road, Gandhinagar, Hyderabad-500020.
**Ph: 7981965128, 8639861350**